

ప్రజా న్యూస్

— నెటవర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 159,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శనివారం , తేదీ :10-10-2026

యుద్ధవిమానం నడిపిన థాయ్‌లాండ్ రాణి

సోలో ఫ్లైట్‌తో సంచలనం!



- స్వీడన్‌లో తయారైన గ్రిపెన్ అనే సింగిల్ సీట్ యుద్ధవిమానంలో రాణి సుతిదా ప్రయాణించారు.
- ఆమె విమాన ప్రయాణం పూర్తయిన తర్వాత పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు.

థాయ్‌లాండ్‌లోని దక్షిణ ప్రాంతమైన సూరత్ థానీ ప్రావిన్స్‌లో ఉన్న వింగ్ 7 ఎయిర్‌బేస్‌లో గురువారం, అక్టోబర్ 8న ఈ విమాన ప్రయాణం జరిగింది. స్వీడన్‌లో తయారైన గ్రిపెన్ అనే సింగిల్ సీట్ యుద్ధవిమానంలో రాణి సుతిదా ప్రయాణించారు.

ఎల్‌నినో ఎఫెక్ట్‌పై సీఎం రేవంత్ అత్యవసర సమావేశం

ఈ నెల 12న మంత్రులతో సమీక్ష!

- రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం వల్ల నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.
- ఈ నెల 12వ తేదీన సచివాలయంలో మంత్రులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.



హైదరాబాద్: వర్షపాతం లోటు ఉన్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం వెంటనే తీసుకోవాల్సిన సహాయక చర్యలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, సాగునీటి నిర్వహణ, వేసవికి ముందే తాగునీటి సరఫరా పరిస్థితి, అనూహ్యంగా పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడం వంటి ప్రధానాంశాలపై ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు. ఇటీవల కేబినెట్ భేటీలోనూ దీనిపై చర్చించగా, ఎల్‌నినో కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, సుమారు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వర్షాభావ ప్రాంతాలను కరువు మండలాలుగా గుర్తించి, ఆదుకునేందుకు రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని మిగతా..2లో

తమిళనాడులో విజయ్ పార్టీ జోరు..

రెండు స్థానాల్లో గెలుపు

- తమిళనాడు రాజకీయాల్లో తమిళగ వెట్రి కళగం పార్టీ తన విజయదుందుభి మోగించింది.
- రాష్ట్రంలో అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన మదురాంతకం, ధరాపురం శాసనసభ నియోజకవర్గాల ఉపఎన్నికల్లో అధికార టీవీకే అభ్యర్థులు ఘనవిజయం సాధించారు.



ఢిల్లి :మదురాంతకం నుంచి పోటీ చేసిన మరగాథం కుమారవేల్, ధరాపురం నుంచి బరిలోకి దిగిన సత్యభామ తమ సమీప ప్రత్యర్థులైన డీఎంకే అభ్యర్థులపై భారీ ఆధిక్యతతో గెలుపొందారు. ముఖ్యమంత్రి సీ. జోసెఫ్ విజయ్ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే సాధించిన ఈ ద్వంద్వ విజయాలు, ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తిరుగులేని మద్దతు అని టీవీకే మంత్రులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఫలితాల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా టీవీకే శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి.

జిల్లా ఏర్పాటు అంటే సరిహద్దులు మార్చడం కాదు



సిద్ధిపేట జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన యువజన సదస్సు కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు, నందిని సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

సిద్ధిపేట, అక్టోబర్ 9: 'సిద్ధిపేట జిల్లా పదేళ్ల ఉత్సవాలు' సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత హరీశ్ రావు, ప్రముఖ రచయిత నందిని సిద్ధారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిద్ధిపేట చరిత్ర, తెలంగాణ చరిత్రను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత గురించి తెలిపారు. 'ఎంతో మంది విద్యార్థులు ప్రాణ త్యాగాలకు ఫలితమే మన తెలంగాణ రాష్ట్రం. ప్రొఫెసర్ జయశంకర్ వంటి వారు జీవిత కాలం తెలంగాణ కోసం తపించారు. నీకు పదవి కావాలా, తెలంగాణ కావాలా అని కేసీఆర్‌ను అడిగితే తెలంగాణ కావాలని కోరుకున్నారు కేసీఆర్. 2001లో కేసీఆర్ అన్ని పదవులు వదలి తెలంగాణ ఉద్యమ బాట పట్టారు. 2014లో ఆమరణ దీక్ష అనే చావు నోట్లో తల పెట్టి మరీ..

జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన..

నెలలోగా దరఖాస్తులు క్లియర్

- జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
- దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి



హైదరాబాద్: తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు. ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై మిగతా..2లో

ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?



- ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ
- ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకంగా మిగతా..2లో

మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన యువ చెస్ కెరటం చల్లా నిహారిక



మంత్రి లోకేశ్‌తో యువ చెస్ క్రీడాకారిణి నిహారిక భేటీ

ఉమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్ సాధించినందుకు అభినందనలు

ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ కావడమే తన లక్ష్యమని వెల్లడించిన నిహారిక

ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తామని లోకేశ్ హామీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ చెస్ క్రీడాకారిణి, ఉమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్ చల్లా నిహారిక రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి నివాసంలో ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి లోకేశ్‌తో భేటీ అయింది. ఇటీవలే ప్రతిష్ఠాత్మక ఫిడే ఉమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను సాధించిన నిహారికను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. మిగతా..2లో

బీజేపీతో లోపాయికారి ఒప్పందమంటూ మహేశ్ ఫైర్



బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు.

హైదరాబాద్, అక్టోబర్ 9: బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. నిరసన కార్యక్రమం ఎందుకు చేయడం లేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఈ-ఫార్ములా కేసులో అరెస్ట్ చేస్తారని, కాళేశ్వరం కేసులో సీబీఐ అరెస్ట్ చేస్తుందని భయమా అని ప్రశ్నించారు. ఉండటానికి ఇల్లు లేదన్న కేటీఆర్‌కు ఫైవ్‌స్టార్ హోటల్స్ ఎలా వచ్చాయని.. ఆయనకు ఇన్ని వేలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని నిలదీశారు. ప్రక్రియపై దేశ వ్యాప్తంగా మిగతా..2లో

స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర: మంత్రి కొల్లు రవీంద్ర



- ఎన్నికలు జరగకపోతే రూ. 12,500 కోట్ల కేంద్ర నిధులు ఆగిపోతాయని వెల్లడి
- బీసీలకు 34% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- గతంలో వైసీపీయే రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని విమర్శ
- ఓటమి భయంతోనే వైసీపీ కోర్టులకు వెళ్లి ఎన్నికలను అడ్డుకుంటోందని వ్యాఖ్య

అమరావతి: వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతోందని, తద్వారా

నేను హామీ ఇస్తున్నా - బీసీలకు పార్టీ పరంగా

34 శాతం కంటే ఎక్కువ సీట్లు ఇస్తాం

- గత 45 ఏళ్లుగా టీడీపీకు బీసీలు వెన్నెముకగా ఉన్నారని సీఎం చంద్రబాబు అన్నారు.
- స్థానిక ఎన్నికల్లో తప్పకుండా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు పార్టీ పరంగా ఇస్తామని స్పష్టం చేశారు.
- ప్రకాశం జిల్లాలో 'మీ భూమి-మీహక్కు' గ్రామ సభలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



అమరావతి : వచ్చే మార్చిలోగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పంపిణీ పూర్తిచేస్తామన్న సీఎం భవిష్యత్తులోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తున్నామని చెప్పారు. ప్రకాశం జిల్లా నర్సింగోలులో 'మీ భూమి-మీహక్కు' గ్రామ సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఓ మహిళకు పట్టాదారు పాసుపుస్తకాన్ని నేరుగా అందించారు. పాలేరు నదిపై వంతెన నిర్మాణంతోపాటు రిజర్వాయర్ స్పిల్ వే, ప్రధాన తూములు నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఎన్ని ఇబ్బందులైనా బీసీలను ఆదుకుంటాం : ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ,

బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

మంత్రి పార్థసారథి



- స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు బ్రేక్
- ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం
- 34 శాతం కోటాకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి
- త్వరలో బీసీ గణన పూర్తి చేసి రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు: మంత్రి పార్థసారథి

సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించరాదన్న నిబంధనను అధిగమించేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారాన్ని ప్రభుత్వం సమర్పించలేదని పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. దీంతో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ కోటాను అమలు చేసేందుకు చట్టపరమైన ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ తీర్పు నేపథ్యంలో మంత్రి కొలుసు పార్థసారథి స్పందిస్తూ, తమ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరంగా ముందుకెళ్లాలని సుప్రీంకోర్టు చెప్పింది. రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పలేదు. త్వరలోనే బీసీ గణన పూర్తి చేసి, దానికి ఆమోదం పొంది రిజర్వేషన్లు కల్పిస్తాం. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోతాయి" అని ఆయన వివరించారు. ఈ సందర్భంగా వైసీపీపై మంత్రి విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంపై, ఎన్నికలపై వైసీపీకి నమ్మకం లేదని, గత రెండున్నరేళ్లలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడలేదని ఆయన ఆరోపించారు. చట్టపరంగా ఇబ్బందులు ఎదురైనా, తెలుగుదేశం పార్టీ పరంగా బీసీలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పిస్తామని పార్థసారథి హామీ ఇచ్చారు.

జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన..

నెలలోగా దరఖాస్తులు క్లియర్

కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వెల్లడించారు. సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.

ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

వస్తే రాజ్యాంగ సంస్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ కీలకమైన సంస్థలపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే కాంగ్రెస్ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

జిల్లా ఏర్పాటు అంటే సరిహద్దులు మార్చడం కాదు

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. రాష్ట్రాన్ని సాధించి పక్కకు తప్పుకోలే. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధిని పరుగులు పెట్టించారు ఆయన. తెలంగాణ వచ్చిన నాడు 5 మెడికల్ కాలేజీలు ఉంటే, 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రంగా మారింది. తెలంగాణ ఏర్పడిన నాడు 2780 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే నేడు 10,000 సీట్లున్నాయి. ధాన్యం పంటలో, ఎంబీబీఎస్ సీట్లలో, డాక్టర్ల ఉత్పత్తిలో నేడు దేశంలో అగ్రస్థానంలో ఉంది. ఒకప్పుడు బెంగాల్ ఈ రోజు ఏం చేస్తుందో, రేపు దేశం అది చేస్తుంది అనే నానుడి ఉండే. ఈ రోజు తెలంగాణ ఏది ఆచరిస్తుందో రేపు దేశం అది ఆచరిస్తుంది అనేలా రాష్ట్రాలన్ని అభివృద్ధి చేశారు. పరిపాలన, అభివృద్ధి నేపథ్యంలో కేసీఆర్ జిల్లాలను విభజించారు. జిల్లా ఏర్పాటు అంటే.. బొందరిస్ ఏర్పాటు కాదు. ప్రజలకు సత్వరసేవలు అందాలనే ఉద్దేశ్యంతోనే జిల్లాలుగా విభజించాం. జిల్లా ఏర్పాటుతో లబ్ధి పొందని కుటుంబమే లేదు. సిద్దిపేట జిల్లా ఏర్పడక ముందు ఎలా ఉంది.. జిల్లా ఏర్పాటు తరువాత ఎలా ఉంది. రేపటి సిద్దిపేట ఎలా ఉండబోతోంది.. అనే దృక్పథంతో పనిచేయాలి' అని హరీశ్ రావు పేర్కొన్నారు.

ఎల్‌నినో ఎఫెక్ట్‌పై సీఎం రేవంత్ అత్యవసర సమావేశం

ఈ నెల 12న మంత్రులతో సమీక్ష!

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ కార్యాచరణ, కేబినెట్ సబ్ కమిటీ నివేదిక, అఖిలపక్ష భేటీ ఏర్పాటు, రైతు సంఘాలు మరియు వ్యవసాయ నిపుణుల సూచనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

మంత్రి నారా లోకేశ్‌ను

కలిసిన యువ చెస్ కెరటం చల్లా నిహారిక

ఈ భేటీలో నిహారిక సాధించిన విజయాలను మంత్రి లోకేశ్ ప్రశంసించారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తూ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్నారని కొనియాడారు. నిహారిక ప్రతిభ, పట్టుదల భవిష్యత్తులో ఎందరో యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తన భవిష్యత్ లక్ష్యాలను నిహారిక మంత్రికి వివరించింది. ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ టైటిల్ సాధించడమే తన తదుపరి లక్ష్యమని ఆమె స్పష్టం చేసింది. ఆమె ఆకాంక్షలను విన్న మంత్రి లోకేశ్, లక్ష్యసాధనలో ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శిక్షణ, అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని భరోసా కల్పించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమని ఆయన పునరుద్ఘాటించారు.

బీజేపీతో లోపాయికారి ఒప్పందమంటూ మహేశ్ ఫైర్

బీజేపీ, మిత్ర పక్షాలు తప్ప అన్ని పార్టీలు రోడ్డెక్కాయన్నారు.

జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించే వరకు నిరసన

'సర్'లో దళితులు, మైనారిటీ, గిరిజనుల ఓట్లు తొలగిస్తున్నారని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో రోహింగ్యాల పేరుతో మమత బెనర్జీని, బిహార్‌లో ఆర్జేడీని గెలవకుండా ఆపారన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించే వరకు నిరసన ర్యాలీలు కొనసాగుతాయని మహేశ్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలనుకుంటే 2009లోనే అయ్యేవారని తెలిపారు. శాశ్వతంగా అధికారంలో ఉండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను తొలగించారని.. జ్ఞానేశ్వర్ కుమార్ లాంటి తొత్తులను నీతఆసీగా పెట్టుకుందని బీజేపీపై విరుచుకుపడ్డారు.

ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఫైర్

నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వాస్తవాలు తెలుసుకోవాలని హితవుపలికారు. ప్రకాశ్ రాజ్ మాట్లాడే దాంట్లో నిజం లేదన్నారు. అంశంలో మొదట స్పందించింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. అర్హుల ఓట్లు కాపాడటమే తమ లక్ష్యమన్నారు. ప్రకాశ్ రాజ్ అంటే గౌరవం ఉందని.. సామాజిక అంశాలపై ఆయన స్పందిస్తారని తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా ఓట్లు కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

డిపెండెంట్‌లకు ఆర్డర్లు అందజేయాలి

సింగరేణి వ్యాప్తంగా కార్మికుల సమస్యలను, ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించిన పలు విజ్ఞప్తులను ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన వాటన్నింటినీ సానుకూలంగా విని తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుండి 300 వరకు ఉన్న డిపెండెంట్ ఆర్డర్లను, ఇతర లీగల్ ప్రాసెస్‌లను రాబోయే 15 రోజుల్లో పూర్తి చేసి అభ్యర్థులకు అందజేయాలని ఆదేశించారు. డిపెండెంట్ ఉద్యోగుల పేర్ల మార్పులకు సంబంధించి సుమారు 136 మంది(గరిష్ఠంగా 170 మంది) సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి ఇందుకు ఏర్పాటు చేసిన సింగరేణి ఆఫీసర్స్ కమిటీ సిఫారసుల ఆధారంగా తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వరకు రావాల్సిన అవసరం లేకుండా సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో ప్రతి నెలా ఒక నిర్దిష్ట బోర్డు మీటింగ్ నిర్వహించాలన్నారు. అక్కడే వీలైనంతమందికి పరీక్షలు నిర్వహించి మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర స్థానిక కారణాల వల్ల విధులకు హాజరుకాక ఉద్యోగాల నుండి తొలగింపునకు గురైన కార్మికుల విషయంలో వన్ టైం ఆప్షన్ కింద తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. విధులు నిర్వర్తించకుండా సమ్మెకు పిలుపునిచ్చిన లేదా సమ్మెలో పాల్గొన్న అధికారులపై, దానికి నాయకత్వం వహించిన వారిపై 'నాన్ మెయింటెనెన్స్ ఆఫ్ డ్యూటీస' కింద ఒక చిన్న హెచ్చరిక జారీ చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించిన భూముల్లో 5774 ఎకరాలు తిరిగి రెవెన్యూ శాఖకు సింగరేణి సంస్థ అప్పగించగా అందులో 4,500 ఎకరాల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు పట్టాలు పంపిణీ చేశారని, మిగతా 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. సింగరేణి అధికారులు, జిల్లా కలెక్టర్‌తో కూడిన కమిటీ ఆక్రమణలో ఉన్న నివాసితుల ప్రాథమిక జాబితాను సిద్ధం చేసి స్థానిక శాసనసభ్యులతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని అర్హులైన లబ్ధిదారుల సమగ్ర జాబితాను తయారు చేసి ఈ ప్రక్రియ మొత్తాన్ని నెల రోజుల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సింగరేణి భూముల్లో మైనింగ్ చేయని ప్రదేశాలను గుర్తించి ఉద్యోగులు, కార్మికుల ఇండ్ల నిర్మాణం కోసం లేఅవుట్ చేసి నెప్రూ హౌజింగ్ కాలనీ తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కూడా భట్టి ఆదేశించారు. సింగరేణి సంస్థ ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌గా తీర్చిదిద్దాలన్నారు. అవసరమైతే వైద్యులకు వేతనాలు, పరిహారం పెంచి నిపుణులైన డాక్టర్లను నియమించాలని, అత్యవసర వైద్యం కోసం కార్డియాక్,

నేను హామీ ఇస్తున్నా - బీసీలకు పార్టీ పరంగా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు ఇస్తాం

మొదటి పేజి తరువాయి



గత 45 ఏళ్లుగా టీడీపీకి బీసీలు వెన్నెముకగా ఉన్నారని వారికి అండగా నిలవడం తన కర్తవ్యమని అన్నారు. వెనుకబడిన వర్గాలను పైకి తీసుకురావడానికి అనేక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. బీసీలంటే వైఎస్సార్సీపీకి గిట్టదని విమర్శించారు. "స్థానిక సంస్థల్లో బీసీలకు ఎన్టీఆర్ 24 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దాన్ని నేను 34 శాతానికి పెంచా. గత ప్రభుత్వం మళ్లీ 24 శాతానికి తగ్గించింది. దీంతో 16,800 మందికి స్థానిక ఎన్నికల్లో నాయకత్వం కోల్పోయే పరిస్థితి వచ్చింది. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పెంచుతామన్నాం, ప్రయత్నించాం. 50 శాతానికంటే రిజర్వేషన్లు పెరుగుతున్నాయంటూ గొడ్డలిపార్టీ కోర్టుకెక్కింది. మేం ఒక కమిషన్‌ను నియమించి నివేదిక తెప్పించాం. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బీసీలను ఆదుకుంటాం. ఆయా వర్గాలు బాగుపడితే టీడీపీ బలపడుతుందనేది వైఎస్సార్సీపీ కుట్ర. నేను హామీ ఇస్తున్నా, స్థానిక ఎన్నికల్లో తప్పకుండా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు పార్టీ పరంగా ఇస్తాం" అని చంద్రబాబు అన్నారు. " ఇప్పటివరకు 40 లక్షల 58 వేల పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇచ్చాం. అక్టోబర్‌లోనే 793 గ్రామాల్లో 4 లక్షల 58 వేలమందికి పాస్ పుస్తకాలిచ్చాం. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 24,116 పాస్‌పుస్తకాలు ఇచ్చాం. గత ప్రభుత్వంలో మీ ఆస్తి, బొమ్మ ఎవరిదో పెట్టేవారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దుచేశాం. మేము రాజముద్రతో పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇస్తున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని చెప్పాం, చేస్తున్నాం. కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి లేకుండా చేశాం. భూమి మీదే, హక్కు మీదే అదే మా కూటమి ప్రభుత్వం మార్క్. ఎన్నో ఏళ్ల పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఈ రిజర్వాయర్ వల్ల 9,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ రిజర్వాయర్ వల్ల 15 గ్రామాల్లో 30 వేలమందికి తాగునీరు అందుతుంది. రిజర్వాయర్ల నిర్మాణాల నాణ్యత ప్రమాణాల్లో కూటమి ఎలాంటి రాజీపడదు.

స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర: మంత్రి కొల్లు రవీంద్ర

మొదటి పేజి తరువాయి

రాష్ట్రానికి రావాల్సిన రూ. 12,500 కోట్ల ఆర్థిక సంఘం నిధులను నిలిపివేయాలని చూస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల పునాది వేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచి వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేశారని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. అయితే, గత ప్రభుత్వం కుట్రపూరితంగా కోర్టుల ద్వారా ఈ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవులను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ మేరకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో తీర్మానం చేశామని, దీనిపై ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని బీసీ కమిషన్ నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందనుందని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినందున 16వ ఆర్థిక సంఘం నిధులు సాధించాలంటే ఎన్నికల నిర్వహణ తప్పనిసరని, ఈ క్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుంటే.. ఓటమి భయంతో వైసీపీ మరోసారి కోర్టులను ఆశ్రయించి ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన రూ.12,500 కోట్ల రాకుండా అడ్డుకోవడమే వారి దురుద్దేశమని విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ వ్యవస్థ సర్వనాశనమైందని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే బీసీల ఎదుగుదలను అడ్డుకుంటున్నారని, జగన్ పాలనలో తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య వంటి బీసీ నేతల హత్యలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు కల్లబొల్లి మాటలతో బీసీలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారి నాటకాలను బీసీ సోదరులు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మరని హితవు పలికారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లకు నిధులు



కేటాయిస్తోందని, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు వంటి హామీలను నెరవేరుస్తోందని వివరించారు. చట్టపరంగా అన్ని అడ్డంకులను అధిగమించి బీసీలకు న్యాయం చేస్తామని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నికలు నిర్వహించి తీరుతామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

తమిళనాడులో విజయ్ పార్టీ జోరు.. రెండు స్థానాల్లో గెలుపు

మొదటి పేజి తరువాయి

మదురాంతకంలో 17,554 ఓట్ల ఆధిక్యంతో మరగాథం విజయం

మదురాంతకం నియోజకవర్గంలో మొత్తం 2,13,788 మంది నమోదిత ఓటర్లకు గాను 1,84,413 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో రికార్డు స్థాయిలో 86.26 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 21 రౌండ్లలో చేపట్టిన ఓట్ల లెక్కింపులో టీవీకే అభ్యర్థి మరగాథం కుమారవేల్ 61,470 ఓట్లు సాధించి, తమ సమీప ప్రత్యర్థి, డీఎంకే అభ్యర్థి పరంధామన్ (43,916 ఓట్లు) పై 17,554 ఓట్ల భారీ వ్యత్యాసంతో గెలుపొందారు. ఈ స్థానంలో అన్నాడీఎంకే అభ్యర్థి గణిత సంపత్ 38,770 ఓట్లతో మూడో స్థానంలో నిలవగా, నామ్ తమిళర్ కట్చి అభ్యర్థి జానకిరామన్ 1,703 ఓట్లు, సీపీఐ(ఎం) అభ్యర్థి సుగంధి 1,441 ఓట్లు సాధించారు. మొత్తం 27 మంది అభ్యర్థులు ఈ స్థానం నుంచి బరిలో నిలిచారు.



ధరాపురంలో సత్యభామ ప్రభంజనం

ధరాపురం స్థానంలోనూ టీవీకే తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. 80.30 శాతం పోలింగ్ నమోదైన ఈ నియోజకవర్గంలో మొత్తం 22 మంది అభ్యర్థులు పోటీ పడగా, 23 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తయింది. టీవీకే అభ్యర్థి సత్యభామ 62,596 ఓట్లు సాధించి, డీఎంకే అభ్యర్థి సుకన్య (52,400 ఓట్లు) పై 10,196 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అన్నాడీఎంకే అభ్యర్థి భానుమతి 41,078 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. అలాగే నామ్ తమిళర్ కట్చి అభ్యర్థి కార్తికకు 4,954 ఓట్లు, సీపీఐ అభ్యర్థి లక్ష్మణన్‌కు 1,099 ఓట్లు పోలయ్యాయి.

ఉపఎన్నిక నేపథ్యం - టీవీకేకు దక్కిన పొలిటికల్ మైలేజ్

గతంలో అన్నాడీఎంకే తరపున గెలిచిన శాసనసభ్యులు తమ పదవులకు రాజీనామా చేసి టీవీకే పార్టీలో చేరడంతో ఈ రెండు స్థానాలకు ఉపఎన్నిక అనివార్యమైంది. టీవీకే, డీఎంకే, అన్నాడీఎంకే, వామపక్షాలు , నామ్ తమిళర్ కట్చి మధ్య ఐదుగురు ప్రధాన భాగస్వాములతో తీవ్ర పోటీ నెలకొంది. రెండు స్థానాలకే పరిమితమైనప్పటికీ, ప్రతిపక్షాల నుంచి ఎదురైన సవాలును తట్టుకుని విజయం సాధించడం ద్వారా ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం తన రాజకీయ బలాన్ని, ప్రజాదరణను మరోసారి నిరూపించుకుంది. ఈ ఫలితాలు ప్రతిపక్ష డీఎంకే, అన్నాడీఎంకేలకు తీవ్ర శ్రేయోభిలాషుల ఆత్మపరిశీలనకు కారణమవ్వగా, విజయం టీవీకే శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.

యుద్ధవిమానం నడిపిన థాయ్‌లాండ్ రాణి .. సోలో ఫ్లైట్‌తో సంచలనం!

మొదటి పేజి తరువాయి

ఇంతకుముందు రెండు సీట్లు ఉన్న యుద్ధవిమానం నడిపిన ఆమె.. ఈసారి ఒకే సీటు ఉన్న యుద్ధ విమానంలో తొలిసారి ఒంటరిగా ప్రయాణించారు. రాణి సుతిదా విజయానికి రాజు మహా వజిరలాంగ్‌కోర్న్ ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు. ఆమె విమాన ప్రయాణం పూర్తయిన తర్వాత పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. గ్రిపెన్ యుద్ధ విమానాన్ని నడిపినవారికి సంబంధించిన ప్రత్యేక గుర్తింపు 'గ్రిపెన్ ఆర్డర్ గోల్డెన్ ప్యాచ్'ను కూడా అందజేశారు.

రాణికి 1,188 గంటల విమాన ప్రయాణ అనుభవం

రాణి సుతిదాకు విమానయాన రంగంలో మంచి అనుభవం ఉంది. ఇప్పటివరకు వివిధ రకాల విమానాల్లో కలిపి 1,188 గంటల పాటు ప్రయాణించారు. సెస్నా, పిలాటస్, పైపర్ వంటి చిన్న విమానాలతో పాటు బోయింగ్ 737 ప్యాసింజర్ విమానాలను కూడా నడిపారు. 2010 లొ సెస్నా విమానాన్ని నడపడంతో ఆమె పైలట్ ప్రయాణం ప్రారంభమైంది.

రాజుతో కలిసి విమాన ప్రయాణాలు

రాణి సుతిదా రాజుతో కలిసి దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల్లో కో-పైలట్‌గా కూడా వ్యవహరించారు. రాజకుటుంబ అధికారిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన విమాన ప్రయాణాల్లో ఆమె తన బాధ్యతలు నిర్వర్తించారు. గత ఏడాది ఏప్రిల్‌లో భూటాన్ పర్యటన సందర్భంగా రాజు, రాణి కలిసి రాజకుటుంబ విమానాన్ని నడిపారు. ఆ విమానం పారో విమానాశ్రయంలో దిగింది. పర్వత ప్రాంతంలో ఉండటం, విమానం దిగే మార్గం క్లిష్టంగా ఉండటంతో పారో విమానాశ్రయం ప్రపంచంలోని సవాళ్లతో కూడిన విమానాశ్రయాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇలా పౌర విమానాలు, ప్రయాణికుల



విమానాలు, సైనిక యుద్ధ విమానాలపై అనుభవం సంపాదించిన రాణి సుతిదా.. ఇప్పుడు యుద్ధవిమానాన్ని సోలోగా నడిపి మరో అరుదైన ఘనత సాధించారు.

భగ్నమవుతున్న డాలర్ డ్రీమ్స్



అమెరికా వీసా అందని పండుగా మారుతుంటే డాలర్ కల చెదిరిపోతున్నది. అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించి, అక్కడే కొంతకాలం ఉద్యోగానుభవం సంపాదించి, ప్రతిభకు తగిన అవకాశాలు అందుకోవాలన్నది వేలాదిమంది భారతీయ విద్యార్థుల కల. ముఖ్యంగా ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, డాటా సైన్స్, ఏఐ, బయోటెక్నాలజీ వంటి 'స్టెమ్' కోర్సుల కోసం అమెరికా విశ్వవిద్యాలయాల వైపు భారతీయుల ప్రవాహం కొన్నేండ్లుగా సాగుతున్నది. కానీ ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న కఠినమైన వలస విధానాలు ఆ ఉరవడికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నాయి. తాజాగా డిపార్టుమెంట్ ఆఫ్ హోం ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ఎఫ్-1 విద్యార్థి చెల్లించాల్సిన అప్రెంటిస్‌షిప్ ఫీజును (దీనిని ఓపీటీ అంటున్నారు) 70 వేల డాలర్లకు పెంచాలని నిర్ణయించడం అతిపెద్ద అడ్డంకిగా నిలుస్తున్నది. ఆప్షన్ పొడిగింపులకు మరో 30 వేల డాలర్లు వెరసి మొత్తం ఫీజు లక్ష డాలర్లకు చేరుకుంటుంది. అంటే మన కరెన్సీలో కొంచెం అటూఇటూగా రూ.కోటి పైనే ఉంటుం ది. కాగితాలపై ఈ భారాన్ని విద్యార్థిపై కాకుండా విశ్వవిద్యాలయంపై మోపుతున్నామని అమెరికా ప్రభుత్వం చెప్తున్నా, అసలు భారం చివరికి విద్యార్థులపైనే పడుతుందని చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం ఓపీటీ దరఖాస్తుకు విద్యార్థి చెల్లించే ఫీజు వందల డాలర్ల స్థాయిలో ఉండటం గమనార్హం. మేకింగ్ అమెరికా గ్రేట్ అగైన్ విధానాలతో ట్రంప్ సర్కార్ తెస్తున్న కొత్త కొత్త నిబంధనలు విదేశీ విద్యార్థులకు పొగపెడుతున్నాయి. ఇది ఒక్క ఓపీటీ ఫీజు సమస్య మాత్రమే కాదు. ట్రంప్ పాలనలో విదేశీ విద్యార్థులు, నిపుణులపై వీసా పరిశీలన అంతకంతకూ కఠినతరమవుతున్నది. ఎఫ్-1 విద్యార్థులపై ఇప్పటికే సోషల్ మీడియా, ఆన్‌లైన్ పోస్టుల పరిశీలన అమల్లో ఉన్నది. అమెరికా విదేశాంగ శాఖ 2026లో ఈ వెట్టింగ్ విధానాన్ని మరింత విస్తరించింది. ఎఫ్-1, ఎం-1, జే-1 దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైళ్లను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. విద్యార్థి అమెరికాలో చదవడానికి వెళ్తున్నాడా? లేదా భవిష్యత్తులో అక్కడే ఉద్యోగం చేయాలని చూస్తున్నాడా? అతని రాజకీయ అభిప్రాయాలేంది? ఇలా అన్ని విషయాలు లోతుగా తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి ప్రతిభ, ఆర్థిక స్థోమత, విశ్వవిద్యాలయ ప్రవేశం వంటి అంశాలకే పరిమితమైన వీసా ప్రక్రియ కాస్తా విస్తృతమైన నిఘా ప్రక్రియగా మారుతున్నది. అదే సమయంలో ఎఫ్-1పై అమెరికా వెళ్లే విద్యార్థులకు నిర్దిష్ట కాలపరిమితి విధించడంతోపాటు అదనపు పొడిగింపు ప్రక్రియలను ప్రవేశపెట్టారు. దీంతో విద్యార్థులు చదువు, పరిశోధన, తదుపరి ఉద్యోగం.. ఇలా ప్రతి దశలోనూ ఇమ్మిగ్రేషన్ విభాగం శల్యపరీక్షలను తట్టుకోవాల్సి వస్తుండటం దినదిన గండంగా తయారైంది. అమెరికా విద్యావ్యవస్థకు అంతర్జాతీయ విద్యార్థులే పెద్ద బలం. అందులో భారతీయుల వాటా అత్యం త కీలకం. అమెరికాలో చదువుతున్న మన దేశ పౌరుల సంఖ్య మూడు లక్షలకు పైగా ఉన్నది. భారతీయ మధ్యతరగతి కుటుంబం అమెరికా విద్య కోసం అప్పుచేసి మరీ భారీగా పెట్టుబడి పెట్టాల్సి వస్తున్న


జిల్లా కలెక్టరేట్‌లో దిశ కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 9 : (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన దిశ కమిటీ సమీక్ష సమావేశంలో దిశ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి , మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంబంధిత శాఖల పనితీరు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం: USFI



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 9:
ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలను భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (USFI) ఆధ్వర్యంలో మహిళా సాధికారత, బాలికల విద్య, సమానత్వం అనే నినాదాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా USFI తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ, ఆడపిల్లలపై వివక్షను తొలగించి, వారికి నాణ్యమైన విద్య, సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలను అరికట్టి, బాలికల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమానికి మహిళా ఎస్ఐ పొలంబియా హాజరై మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో USFI జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సందీప్, ప్రశాంత్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ తులసి, జిల్లా నాయకులు సిద్ధు, దినేష్, ప్రియాంక, సాహితీ, చందన, జెస్సికా, స్పందనతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్సీ సబ్‌ప్లాన్‌ను పునరుద్ధరించాలి: DHPS



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 9: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..
ఎస్సీ సబ్‌ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించి, దళితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇన్నూా ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ సూపరింటెండెంట్ వెంకట్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఇన్నూా జిల్లా కన్వీనర్ గడ్డం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. దళితులపై దాడులు, కుల వివక్షను అరికట్టడంలో ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, ప్రతి దళిత ఇన్నూా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు పాల్గొన్నారు. కుటుంబానికి అంబేద్కర్ పేరుతో రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలని, అసైన్డ్ భూములకు హక్కులు కల్పించాలని, ఇందిరమ్మ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అలాగే ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, పారిశ్రామిక రుణాల సబ్సిడీలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కీర్తి కుమార్, రవికుమార్, అనిల్ తదితరులు

జోగిపేటకు విద్యా వరం నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.22.88 కోట్లు మంజూరు

ప్రజా న్యూస్ అక్టోబర్ 09 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)
జోగిపేటలోని నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. కళాశాలలో నిర్మాణ, పునరుద్ధరణ పనుల కోసం రూ.22.88 కోట్లకు పరిపాలన అనుమతులు ఇస్తూ ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు (జీవో నంబర్ 173) జారీ చేసింది. ఈ ఉత్తర్వులు అక్టోబర్ 8న వెలువడ్డాయి.
ఈ నిధులతో కళాశాలలో కొత్త భవనాలు, తరగతి గదులు, మౌలిక సదుపాయాల కల్పన, పాత భవనాల మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్నారు. ఇప్పటివరకు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ఇది ఎంతో ఊరటనిచ్చే అంశమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
అందోల్ నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, ఆయన కృషి


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Higher Education Department - Sanction of an amount of Rs.2287.55 Lakhs for Construction and Renovation Works at Nehru Memorial Government Degree College, Jogipet, Sangareddy District – Administrative Sanction - Orders - Issued.

HIGHER EDUCATION (CE) DEPARTMENT

G.O.RT.No. 173 Date:08.10.2026
Read:

From the Commissioner of Collegiate Education, Hyderabad, Lr.File No.CCE-GDCS/GEN/14/2026-GEN, dated: 01.08.2026.

ORDER:

In the circumstances reported by the Commissioner of Collegiate Education, Hyderabad in the reference read above, and after careful examination of the matter, Government hereby accord administrative sanction for an amount of Rs.2287.55 Lakhs for Construction and Renovation Works at Nehru Memorial Government Degree College, Jogipet, Sangareddy District.

2. The amount sanctioned at Para (1) above shall be met under the Head of account 4202-01-203-25-70-530/531.

3. The Commissioner of Collegiate Education, Hyderabad, shall take further necessary action, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To :
The Commissioner of Collegiate Education, Hyderabad.
The Pay & Accounts Officer, Telangana, Hyderabad.
The Director of Treasuries and Accounts, Telangana, Hyderabad.
The Accountant General, Telangana, Hyderabad.
Copy to:
The P.S to Secretary to Hon'ble Chief Minister and Hon'ble Minister (Education).
The OSD to Hon'ble Deputy Chief Minister (Finance, Planning & Energy).
The P.S to Special Chief Secretary to Government, Finance Department.
The P.S to Principal Secretary to Government (Education).
The Finance (EB5.IV) Department.
Sf/Sc.

//FORWARDED BY ORDER//
SECTION OFFICER

ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవలే నియోజకవర్గంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణం పూర్తికాగా, ఇప్పుడు డిగ్రీ కళాశాల అభివృద్ధికి కూడా నిధులు రావడంతో విద్యారంగానికి మరింత ఊపు వచ్చిందని అంటున్నారు.



ఈ నిధుల మంజూరుపై జోగిపేట ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు త్వరగా ప్రారంభించి, నాణ్యతతో పూర్తి చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

వేలూరు కేశవ చౌదరికి ఘనంగా జన్మదిన వేడుకలు

- భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షల వెల్లువ

- శాలువా పూలమాలతో సత్కరించిన జనసేన నేత ముత్తంశెట్టి కృష్ణ

అనంతసాగరం అక్టోబర్ 9 ప్రజాన్యూస్ నెట్ వర్క్.రిపోర్టర్. యు. ప్రవీణ్ కుమార్ :

సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వేలూరు కేశవ చౌదరి జన్మదిన వేడుకలు నెల్లూరులోని ఆయన కార్యాలయంలో సోమశిల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేశవ చౌదరిపై అభిమానంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ ప్రాంగణం అభిమానులు శ్రేయోభిలాషుల రాకతో సందడిగా మారింది. పలువురు నాయకులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వానికి చెందిన నాయకులు కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనంతసాగరం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు ముత్తంశెట్టి కృష్ణ శాలువా కప్పి, పూలమాలతో వేలూరుకేశవ చౌదరిని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



నాయకులు అందించిన ఆత్మీయ అభినందనలతో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో వై. రమేష్ ఎ. ప్రవీణ్ కుమార్ ఎ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాంతినికేతన్ విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



(సదాశివపేట మండలం) అక్టోబర్ 9: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి అనిల్ కుమార్..
సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ అరవిందశ్రీ, ప్రిన్సిపల్ సుప్రియ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళల గౌరవాన్ని, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెబుతుందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. అందంగా బతుకమ్మలను తయారుచేసిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక బహుమతులు అందజేసింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్‌కు చెందిన ఎం. రాకేష్ ముదిరాజ్ కి మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా,



కుత్బుల్లాపూర్. అక్టోబర్ .9. ప్రజా న్యూస్ నెట్వర్క్..
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి,షాల్వా తో సత్కరించారు.అనంతరం నియామక పత్రాన్ని హన్మంత్ రెడ్డి చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎం. రాకేష్ ముదిరాజ్‌కు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, ఎన్ ఎస్ యు ఐ సంస్థను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి, ప్రజలకు మరియు విద్యార్థులకు సేవలందిస్తూ, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు

బంతిపూల పంటకు వర్షాభావం దెబ్బ

- ఎండల తీవ్రతతో తగ్గిన పూల దిగుబడి బంతిపూల కొరతతో

- వ్యాపారులకు భారీ నష్టాలు, వర్షాలు లేక వెలవెలబోతున్న పూల వ్యాపారం

ప్రజా న్యూస్ అక్టోబర్ 09 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)
వర్షాలు సరిగా కురవకపోవడం, ఎండల తీవ్రత పెరగడంతో బంతిపూల పంట ఆశించిన స్థాయిలో పండలేదు. దీంతో సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, పూల వ్యాపారంపైనా ప్రతికూల ప్రభావం పడింది.సాధారణంగా పండుగలు, శుభకార్యాలు, వివాహాల సమయంలో బంతిపూలకు మంచి డిమాండ్ ఉంటుంది. అయితే ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో దిగుబడి తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. మార్కెట్‌కు రావాల్సిన స్థాయిలో పూలు రావడం లేదు.పూల కొరత, కొనుగోలు ఖర్చులు పెరగడంతో వ్యాపారులు నష్టాలను ఎదుర్కొంటున్నారు. పూలను కొనుగోలు చేసి విక్రయించే చిన్న వ్యాపారులకు ఈ పరిస్థితి మరింత భారంగా మారింది. ప్రభుత్వం స్పందించి రైతులు, వ్యాపారులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



కరెంట్ కోతలను అరికట్టాలి..

- అసైన్డ్ భూముల భూసేకరణ ఆపాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి జయరాజు డిమాండ్



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 9: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..
సంగారెడ్డి జిల్లాలో కరెంట్ కోతలను వెంటనే అరికట్టి, రైతుల పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుందరయ్య భవన్‌లో జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యుత్ కోతలు, తక్కువ వోల్టేజీతో వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అసైన్డ్ భూముల బలవంతపు భూసేకరణను వెంటనే నిలిపివేయాలని, పేదల భూములను కంపెనీలకు కట్టబెట్టే చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. పేదల భూములను స్వాధీనం చేసుకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నల్గొండలో జరిగే అఖిల భారత రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు కే. రాజయ్య, ఎన్. శ్రీనివాస్, టీ. భూషణం తదితరులు పాల్గొన్నారు.

బీవీఎం స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు..

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 9: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..



సంగారెడ్డి బైపాస్‌లోని బీవీఎం స్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ అనూష్మ కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు పండుగల పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు జి. శ్రీవాణి, జి. కవిత, జి. సుజాత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాగా చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురండి.

సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి.

దేవరకొండ గుడిపల్లి అక్టోబర్ 9,శంకర్ యాదవ్ ప్రజా న్యూస్.



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ప్రతి గవర్నమెంట్ స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ షూస్ టై బెల్ట్ లను శుక్రవారం నాడు జడ్పీహెచ్ఎస్ గుడిపల్లి స్కూల్లో హెడ్ మాస్టర్ సముద్రాల శ్రీనివాస్ మరియు గుడిపల్లి గ్రామసర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ టై బెల్ట్ షూస్ అందించడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను అందించి వారిని క్రమశిక్షణతో మెలిగేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు కూడా బాగా చదువుకొని గుడిపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కి మంచి పేరు తేవాలని కోరడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ గ్రామం ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీను వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ బోడ నాగరాజు కత్తుల రమేష్ వట్టేపు శ్రీను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా..

పోలీసు సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా!

పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్ల



రోడ్డు ప్రమాదంలో గాయపడిన హెడ్ కానిస్టేబుల్‌ను పరామర్శించిన పల్నాడు ఎస్పీ

పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి, ఐపీఎస్ శుక్రవారం నరసరావుపేటలోని గజ్జల బ్రహ్మారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్గి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జె. నరసింహారావు (హెచ్‌సీ 577)ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సేవలు పొందుతూ విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆపద సమయంలో పోలీసు సిబ్బందికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ఈ నెల 10న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహణ..

- పార్టీ శ్రేణులకు పీసీసీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాస్ పిలుపు



పాయకరావుపేట, అక్టోబర్ 9 ప్రజా న్యూస్ నెట్వర్క్: ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని ప్రశ్నిస్తూ, ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్‌తో ఈ నెల 10వ తేదీన కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాస్ కోరారు. విజయవాడలో ఏఐసీసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి, శాసనమండలి సభ్యుడు పీవీ మోహన్, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజును జగతా శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చలో రాజ్‌భవన్ కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కూటమి ఎంపీలు జంతర్‌మంతర్ వద్దకు శాంతియుతంగా వెళ్తుండగా అడ్డుకోవడం, బలప్రయోగానికి దిగడం దురదృష్టకరమని జగతా శ్రీనివాస్ అన్నారు. ఎంపీలపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి నాయకత్వంలో చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని జగతా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

విద్యుత్ కోతలపై రైతులతో కలిసి బీఆర్ఎస్ ధర్నా

రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి: డాక్టర్ పిల్లుట్ల రఘు

మఠంపల్లి, అక్టోబర్ 9 (ప్రజా న్యూస్): హుజూర్‌నగర్ నియోజకవర్గంలో విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో శుక్రవారం మఠంపల్లి మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పిల్లుట్ల రఘు మాట్లాడుతూ.. విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కనీసం మరో నెల రోజులపాటు విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేసి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం రైతులు, నాయకులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు, అడ్వకేట్ నగేష్ రాథోడ్, వీరారెడ్డి, ఇస్మాయిల్, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, పిల్లుట్ల కొండల్‌తో పాటు పలువురు సర్పంచులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సిబ్బందికి సన్మానం

చిలుకూరు అక్టోబర్ 09:(ప్రజా న్యూస్ నెటవర్క్ సూరిబాబు)





చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడి సిబ్బందిని శుక్రవారం బట్టు ఠాగూర్ నాయక్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు... ప్రజాసేవా ప్రస్థానంలో ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అంగన్‌వాడీ సిబ్బందిని సన్మానించడం జరిగింది. బీజేపీ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహార పంపిణీ, గర్భిణులు, బాలింతలకు అవసరమైన సేవలు అందించడంలో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బంది సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం సేవలందించే సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు ప్రేరణ కలుగుతుందని తెలిపారు. మానవ సేవే మాధవసేవ అనే భావనతో ప్రజలకు సేవలందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి. నాగేశ్వరరావు, బి. విజయ బాలాజీ, బి. శ్రీకాంత్, బి. రాఘవేంద్రరావు, స్థానిక ఉపసర్పంచ్, సాయి కృష్ణ ప్రసాద్, రాజకుమార్, సాయి, సుబ్రమణ్యం, పండు తదితరులు పాల్గొన్నారు...

సహకార చక్కెర కర్మాగారాలను పునరుద్ధరించాలి

రైతుల బకాయిలు, కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి.. సీపీఐ డిమాండ్

రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు

పాయకరావుపేట, అక్టోబర్ 9 ప్రజా న్యూస్ నెట్వర్క్: మూతపడిన సహకార చక్కెర కర్మాగారాలను పునరుద్ధరించి రైతులు, కార్మికులు, ఉద్యోగులకు న్యాయం చేయాలని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రావు జగ్గారావు డిమాండ్ చేశారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు పేరుతో ప్రచారం చేయడం కంటే ఇప్పటికే మూతపడిన కర్మాగారాలను తిరిగి ప్రారంభించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. అనకాపల్లి జిల్లాలోని చక్కెర కర్మాగారాల పరిరక్షణ కోసం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు కోడుగంటి గోవిందరావు భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. తుమ్మపాల, గోవాడ, ఏటికొప్పాక, తాండవ చక్కెర కర్మాగారాలను ప్రభుత్వం నిర్వహించాలని రావు జగ్గారావు డిమాండ్ చేశారు. రైతులకు చెల్లించాల్సిన చెరుకు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, కార్మికులు, ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాలని కోరారు. కర్మాగారాల లిక్విడేషన్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పాయకరావుపేట మండల కార్యదర్శి వెలుగుల అర్జున్‌రావు, సీనియర్ నాయకులు ఓ. వీరభద్రరావు, సత్తిబాబు, మహిళా రైతులు కాసులమ్మ, పెద్దబుల్లి తదితరులు పాల్గొన్నారు.



చేగువేరా విప్లవ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా చేగువేరా 59వ వర్ధంతి

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 09 (ప్రజా న్యూస్ నెట్ వర్క్) :

చేగువేరా విప్లవ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్ లో శుక్రవారం చేగువేరా 59వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ చేగువేరా ఆశయాలను, పాలకులు యువ, యువత ప్రశ్నించే గొంతుకగా మారాలని, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్, చేగువేరా వంటి విప్లవకారుల త్యాగాలు యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని, సామాజిక చైతన్యాన్ని, సమానత్వ భావనను పెంపొందించాలని అన్నారు. విప్లవం కోసం ఎదురుచూడకుండా, పోరాడి. దోపిడీ లేని సమాజం, కుల మత వివక్ష లేని సమాజం, ప్రతి ఒక్కరికీ విద్య, ఉపాధి, గౌరవం అందే సమాజ నిర్మాణమే నిజమైన విప్లవ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఉప్పల్ మండల కార్యదర్శి మహేష్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, రాజు, సుదర్శన్, ప్రతాప్, నరేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.



లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

- నృత్యాలతో చిన్నారుల సందడి

(గుర్రంపోడు శీష్-09 ప్రజా న్యూస్ రిపోర్టర్)



గుర్రంపోడ్ లోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాల విద్యార్థులు మహిళలు మరియు ఉపాధ్యాయినిలు బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ గౌరవ పండుగ బతుకమ్మ అని, మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని అన్నారు. బతుకమ్మ పండుగను ముందస్తుగా మా పాఠశాలలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంద న్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జి కడారి స్వామి, విజయ్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, రాజు, హరీష్, సుమన్, పరిమళ, చంద్రకళ, షబానా, సొనాలి, శిల్ప, అఖిల, సొనాలి, తపస్విని, సుబి, నైసి, లోరా థామస్, నీలిమ, దివ్య పాల్గొన్నారు.

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక ||

బీసీలకు 34 శాతం సీట్ల కేటాయింపునకు టీడీపీ కట్టుబడి ఉంది

- బీసీల రాజకీయ, ఆర్థిక అభ్యున్నతికి ప్రాధాన్యం..- ప్రభుత్వ విప్ యనమల దివ్య

తుని (హెచ్.కొత్తూరు), అక్టోబర్ 9 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. పార్టీ పరంగా బీసీలకు 34 శాతం సీట్లు కేటాయించేందుకు టీడీపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తుని మండలం హెచ్.కొత్తూరులో మీడియాతో ఆమె మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం జీవో నంబర్లు 105, 1065లను తీసుకొచ్చిందని యనమల దివ్య తెలిపారు. వెనుకబడిన వర్గాలను రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహించడం టీడీపీ సిద్ధాంతమని ఆమె పేర్కొన్నారు. బీసీల హక్కుల కోసం పార్టీ నిరంతరం పోరాడుతోందని, చట్టపరంగా 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేని పరిస్థితి ఉన్నప్పటికీ పార్టీ తరఫున అదే శాతం సీట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. 1987లో తొలిసారిగా బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయ సంస్కరణలకు టీడీపీ శ్రీకారం చుట్టిందని యనమల దివ్య గుర్తుచేశారు. 1995లో రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు.బీసీలకు 34 శాతం చట్టపరమైన రిజర్వేషన్లు కల్పించడాన్ని అడ్డుకున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని యనమల దివ్య వ్యాఖ్యానించారు. బీసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజలు గమనిస్తున్నారని




అన్నారు.

జ్యోతిరావు పూలే ప్రజా భవన్

: తెలంగాణ రాష్ట్రం సాంఘిక సంక్షేమ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కుత్బుల్లాపూర్. అక్టోబర్ .9 ప్రజా. న్యూస్ నెట్వర్క్ ..
ని గంధం సుమన్ మాదిగ టి డి ఆర్ పి ఎస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది
రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము : తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ ఎన్ సోమన్న నాయుడు శివ తదితరులు పాల్గొన్నారు



అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా నెలపర్తి నాగరాజు

పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తా..

నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన నాగరాజు

పాయకరావుపేట, అక్టోబర్ 9 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమితులైన నెలపర్తి నాగరాజు పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. 76వ పోలింగ్ స్టేషన్ (పీఎస్)కు బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్ఏ)గా పనిచేస్తున్న తనకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఈ పదవిని కుటుంబ బాధ్యతగా భావించి పార్టీకి సేవ చేస్తానని పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ తన బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంబాల జోగులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిక్కాల రామారావు, జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబాకు నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండల శాఖ అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, జగతా శ్రీనివాసరావు, పట్టణ శాఖ అధ్యక్షులు దనిశెట్టి బాబి, సుందరి లత, సీతా రత్నం, శ్రీదేవికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా సీనియర్ నాయకుడు దనిశెట్టి బాబూరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు, అభివందనాలు తెలియజేశారు.



రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

భూవివాదాలకు తావులేకుండా రైతులకు భూమిపై సంపూర్ణ హక్కులు కల్పిస్తాం

: ప్రభుత్వ విప్ యనమల దివ్య

తుని, అక్టోబర్ 9 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
రైతులకు భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించడంతోపాటు భవిష్యత్తులో భూవివాదాలు తలెత్తకుండా పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. కోటనందూరు తహసీల్దార్ రాజు ఆధ్వర్యంలో తేటగుంట క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే తుని తహసీల్దార్ ప్రసాదరావు ఆధ్వర్యంలో డి.పోలవరం గ్రామ రైతులకు కూడా యనమల దివ్య పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పక్షాన నిలిచారని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని యనమల దివ్య తెలిపారు.



స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ మండల అధ్యక్షురాలిగా నండిపాటి సైదమ్మ

- మహిళా హక్కుల పరిరక్షణకు కీలక బాధ్యతలు..

- సంస్థ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు

గరిడేపల్లి మండలం, అక్టోబర్ 9, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ విస్తరణలో భాగంగా పోనుగోడు గ్రామానికి చెందిన నండిపాటి సైదమ్మను మండల అధ్యక్షురాలిగా నియమించారు. మహిళల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, సామాజిక అభ్యున్నతి కోసం సంస్థ తరఫున చురుకుగా పనిచేయాలని ప్రతినిధులు కోరారు. మహిళలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేయడంతో పాటు సంస్థను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ సంస్థ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు.



పాల్తేరు అంకంపేటలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

- హోంమంత్రి వంగలపూడి అనిత సహకారంతో పనులకు శ్రీకారం..

- ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు

పాయకరావుపేట (పాల్తేరు), అక్టోబర్ 9 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
పాయకరావుపేట నియోజకవర్గంలోని పాల్తేరు అంకంపేటలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. హోంమంత్రి వంగలపూడి అనిత సహకారంతో చేపట్టిన ఈ పనులకు దేవవరపు రాజబాబు, దేవవరపు రఘు నాయకత్వంలో కొబ్బరికాయ కొట్టి కూటమి నాయకులు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, పాయకరావుపేట జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గడ్డం బుజ్జి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు చించీలపు పొద్దు, పట్టణ శాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి బొందు కాశీ విశ్వనాథ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి వంక వెంకటరమణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ఎగదాసు నానాజీ పాల్గొన్నారు.అలాగే పాల్తేరు తెలుగుదేశం గ్రామ శాఖ అధ్యక్షుడు కొంకుపూడి రమేష్, ఎంపీటీసీ సభ్యుడు చిట్టిబాబు, జనసేన సీనియర్ నాయకుడు అక్కిరెడ్డి వరహాలు, ఉప సర్పంచ్ దేవవరపు శివరాజు, మాజీ ఉప సర్పంచ్ రాంబాబు, సుబ్రమణ్యం, బుద్దాల శ్రీను, ఇసరపు తాతారావు, మాకినీడి సత్తిబాబు, ఘనసాల, గంగేశ్వరరావు, ముద్దాల వీరబాబు,



పెదకాపు గోపి, తెలుగుదేశం జనసేన నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

రఘునాథపాలెం శివారులో పోలీసుల దాడి..

9 మంది పట్టివేత!

జూదం స్థావరంపై మట్టంపల్లి పోలీసుల దాడి.. రూ.15,200 నగదు స్వాధీనం

ఆరు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్ సీజ్.. కొనసాగుతున్న దర్యాప్తు

మట్టంపల్లి మండలం, అక్టోబర్ 9, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి, షేక్ అబ్దుల్ రజాక్ :
సూర్యాపేట జిల్లా మట్టంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రఘునాథపాలెం గ్రామ శివారులో డబ్బులతో జూదం ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.15,200 నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మట్టంపల్లి ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి ఈ చర్యలు చేపట్టారు. మస్తాన్, హసన్, సైదా వలి, నాగులమీరా, గురువులు, సైదులు, వెంకటనారాయణ, జాని, సైదా నాగులమీరాలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. డబ్బులతో జూదం ఆడటం, నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

నందికొండలో స్థానిక భవన నిర్మాణ కార్మికుల పొట్టకొడుతున్న కాంట్రాక్టర్లు!

- స్థానికులకు పనులు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల కూలీలతో పనులు

- దైవజ్ఞాన సిలువ కేంద్రంలోని నిర్మాణాలపై విచారణ చేపట్టాలి

నాగార్జునసాగర్, అక్టోబర్ 9, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ కిరణ్ కుమార్ :

నందికొండ మున్సిపాలిటీలో స్థానిక భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారని కాంట్రాక్టర్లపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కార్మికులకు ఉపాధి లేకుండా చేయడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్‌కు సమాచారం ఇవ్వకుండా పనులు నిర్వహించడంపై అభ్యంతరం తెలిపారు. దైవజ్ఞాన సిలువ కేంద్రంలో జరుగుతున్న నిర్మాణాలపై విచారణ జరిపి, అక్రమాలు ఉన్నట్లు తేలితే వెంటనే చర్యలు తీసుకోవాలని యూనియన్ అధ్యక్షుడు నాని, సీపీఐ పట్టణ కార్యదర్శి వల్లెపు నాగార్జున, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి హరిచంద్ నాయక్, వలుపు రామకృష్ణ, ఇబ్రహీం, శ్యామ్‌సాగర్ తదితరులు డిమాండ్ చేశారు. స్థానిక కార్మికులకు



ఉపాధి కల్పించాలని కోరారు.

జానకి నగర్‌లో అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సన్మానం!

- సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా శాలువాలతో సత్కారం

- చిన్నారులు, మహిళల సంక్షేమంలో అంగన్‌వాడీ సిబ్బంది సేవలు కీలకం

చిలుకూరు మండలం, అక్టోబర్ 9, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ సూరిబాబు :
ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానంలో 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామంలో అంగన్‌వాడీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. బట్టు ఠాగూర్ నాయక్ ఆధ్వర్యంలో, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ ఆదేశాల మేరకు బీజేపీ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహార పంపిణీ, గర్భిణులు, బాలింతలకు సేవలు అందించడంలో అంగన్‌వాడీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బంది సేవలను గుర్తించి గౌరవించడం సమాజ బాధ్యత అని తెలిపారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే భావనతో సేవలందించే వారిని ప్రోత్సహించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో బి. నాగేశ్వరరావు, బి. విజయ బాలాజీ, బి. శ్రీకాంత్, బి. రాఘవేంద్రరావు, స్థానిక ఉపసర్పంచ్, సాయి కృష్ణ ప్రసాద్,



రాజకుమార్, సాయి, సుబ్రమణ్యం, పండు తదితరులు పాల్గొన్నారు.